గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్టు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 15: గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేసిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. విశాఖపట్నంకు చెందిన పోమేశ్వర రావు, రాజశేఖర్, పండుకుమార్ స్నేహితులు. జల్సాలకు అలవాటుపడి డబ్బు కోసం విశాఖపట్నం నుంచి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి నగరలో అమ్మడానికి తీసుకొచ్చారు. విశ్వసనీయ సమాచారంతో లోతుకుంట లక్ష్మీకళామంది పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా వాహనంపై వస్తున్న ముగ్గురిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద మూడు బ్యాగుల్లో 31 కిలోల గంజాయిని పట్టుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

మేడ్చల్/మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 15:కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం నిర్వహించనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని బీఆర్‌టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శివబాబు, జిల్లా కార్యర్శి యాదయ్యలు పిలుపునిచ్చారు. నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలో మున్సిపల్ కార్మికులతో ప్రత్యేక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. సమ్మె పోస్టర్‌ను ఆయన కార్మిక సంఘాల నాయకులతో కలిసి ప్రభాకర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు వీరస్వామిచ స్వామి, కుమార్, పోచమ్మ, బసవయ్య,కార్మిక సంఘాల నాయకులు భీమ్‌నాయుడు, శ్రీనాథ్, స్మరణ్, నరేశ్, మున్నా, నవీన్, కిరణ్, వినయ్, సాయిరెడ్డి, ఆనంద్, చైతన్య, అభిత్‌ఖాన్, సంతోష్, బాలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మాత, శిశు మరణాలను అరికట్టాలి

వైద్యాధికారులతో డీఎంహెచ్‌వో సమీక్ష

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 15: మాత, శిశు మరణాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి రఘునాథ స్వామి వైద్య అధికారులు, సిబ్బందికి సూచించారు. కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం వైద్యాధికారులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో శిశురమణాలపై సమీక్ష నిర్వహిస్తూ పిల్లల మరణాలకు గల కారణాల్లో భౌగోళిక వైవిధ్యాన్ని అర్థం చేసుకోవాలన్నారు. తద్వారా శిశు ఆరోగ్య, ప్రసూతి సంరక్షణ చర్యలను మెరుగుపర్చుకొని, మాతా శిశు మరణాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ నారాయణరావు, డాక్టర్ ఆనంద్, వైద్యాధికారులు డాక్టర్ సరస్వతీ, డాక్టర్ సంధ్య, డాక్టర్ గీతా ప్రసాద్, ఎంసీహెచ్ పీవో డాక్టర్ పద్మావతి, జవహర్‌నగర్, కీసర, ఉప్పల్, దుండిగల్, జగద్గిరిగుట్ట పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ అధికారులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో పాల్గొన్న డీఎంహెచ్‌వో రఘునాథ స్వామి, అధికారులు

సుమనోహరంగా స్వరఝురి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి15: పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన స్వరఝురి కార్యక్రమం సుమనోహరంగా సాగింది.సంగీత కళాకారులు దాదాపు గంటసేపు వివిధ రకాల వాయిద్యాలు లయబద్ధంగా వాయించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహునితులుగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సంచాలక్ మాన్యశ్రీ మోహన్ భాగవత్ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎం రత్నం,ఎల్లా వెంకటేశ్వర్ రావు,ఆర్‌పీపట్నాయక్, సంగీత ప్రముఖులు, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు నాగరాజు, సురేందర్‌రెడ్డి,డాక్టర్ కృష్ణప్రసాద్,ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య పరిరక్షణకు కృషి:ఎమ్మెల్యే

మల్కాజిగిరి, ఫిబ్రవరి 15: పేదల ఆరోగ్య పరిరక్షణకు కోసం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఈస్ట్ ఆనంద్‌బాగ్‌కు చెందిన భవానీ సాయిరాం సింగ్ చికిత్స కోసం రూ.1.2లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాలను ఎమ్మెల్యే వారికి అందజేశారు.

పారిశుద్ధ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్‌లో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి

కీసర, ఫిబ్రవరి 15: పారిశుద్ధ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు జలాల్‌పురం సత్తిరెడ్డి సూచించారు. కీసరలో గురువారం పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ నందకిశోర్ అధ్యక్షతన పారిశుద్ధ్యంపై ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ చెత్తా చెదారం లేకుండా పంచాయతీ సిబ్బందితో నిత్యం శుభ్రం చేయించాలన్నారు. స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ 14 వార్డులో సమస్యలు లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వినూత్నరెడ్డి, కార్యదర్శి గంగన్న, నాయకులు పాల్గొన్నారు.అదేవిధంగా కీసర పంచాయతీ కార్యాలయానికి మండల కాంగ్రెస్ నేతలు కలిసి 25 కుర్చీలను విరాళం అందించారు.

డబిల్‌పూర్ గ్రామంలో...

మేడ్చల్ రూరల్: గ్రామ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి సూచించారు. డబిల్‌పూర్ గ్రామంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు గౌస్, మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, నాయకులు భాగ్యరెడ్డి, అశోక్, మల్లేశ్, శ్రీనివాస్, శ్రీరాం రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధి చేస్తా...

8వ వార్డులో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ ప్రణీత, కౌన్సిలర్ స్వప్న

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 15: అందరి సహకారంతో దమ్మాయిగూడ మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు చేపట్టిన సీసీ రోడ్లు, అంతర్గత మురికి కాలువ పనులకు గురువారం ప్రణీత శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కమిషనర్ ఎస్.రాజమల్లయ్య, డీఈఈ చిరంజీవులు, కౌన్సిలర్ స్వప్న, నాయకులు హరిగౌడ్, ఖాజామియా, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'బండారి'కి ముస్లింల వినతి

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేసిన మైనార్టీ నాయకుడు భద్రుద్దీన్

కాప్రా, ఫిబ్రవరి 15: ఈనెల 25,26 తేదీల్లో ముస్లింలు శ్మశానవాటికల వద్ద జరుపుకునే షబ్బేబరాత్ (జగ్నేకీ రాత్) పెద్దల పండుగ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని అన్ని శ్మశానవాటికల వద్ద నీరు, విద్యుత్ సౌకర్యంతో పాటు ఇతర వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉప్పల్ బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.కే.భద్రుద్దీన్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గురువారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలోభద్రుద్దీన్‌తో పాటు ముస్లింలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

రామంతాపూర్, ఫిబ్రవరి 15: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ అధికారులకు సూచించారు. గురువారం డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డలో సీవరేజీలను అధికారులతో కలిసి వారు పరిశీలించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామన్నారు. కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్,వాటర్ వర్క్స్ ఏఈ సత్యనారాయణ,నాయకులు కొండల్ రెడ్డి,జగన్,బాలు, శ్యామ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీరప్పగడ్డలో సీవరేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్

పేద విద్యార్థులకు ఉచిత విద్య,వసతి సౌకర్యాల కల్పనకు కృషి

చర్లపల్లి, ఫిబ్రవరి 15: పేద విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు భోజన, వసతి సౌకర్యాల కల్పనకు పోతుకూచి సోమసుందర సోషల్ వెల్ఫేర్ ట్రస్టు కృషి చేస్తుందని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ బీఎన్‌రెడ్డినగర్‌లో హోమ్ ఫర్ అర్బన్ భవనంలో పీఎస్ఎస్ ట్రస్టు వార్షికోత్సవ వేడుకలను ఆయన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్సైలు శేఖర్, హరిందర్‌లతో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరువై సంవత్సరాలుగా రాష్ట్రంలో పన్నెండు శాఖలను విస్తరించి వేలాది మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందించామన్నారు. ఎస్సైలు శేఖర్, హరీంధర్ మాట్లాడుతూ పీఎస్ఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులను దత్తత తీసుకొని వారికి విద్యను అందించి ఇప్పటికే రెండు వందల మంది గ్రాడ్యుయేట్లు, వెయ్యి మందికిపైగా డిప్లొమా ఇంజినీర్లతోపాటు ప్రభుత్వ ఉద్యోగ పొందే అవకాశం కల్పించినందుకు అభినందించారు.కార్యక్రమంలో జడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, ట్రస్టు సభ్యులు శాంతి, శ్రీనివాస్, కొమరయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

శామీర్‌పేట, ఫిబ్రవరి 15: మరమ్మతుల కారణంగా 33-11కేవీ ఉద్దెమర్రి సబ్ స్టేషన్ పరిధిలోని ఎల్లగూడ ఫీడర్‌లోని ఆర్రాస్‌పల్లి, ఎల్లగూడ, వ్యవసాయ క్షేత్రాలకు శుక్రవారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈలు సురేందర్, శ్రీనివాస్‌గౌడ్‌లు తెలిపారు.

మేడ్చల్ పట్టణంలో..

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలోని 11కేవీ హౌజింగ్ బోర్డు ఫీడర్ పరిధిలో గురువారం హౌసింగ్ బోర్డు, వినాయక్‌నగర్ రోడ్ 1, 2 ప్రాంతాలకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శశిధర్ రెడ్డి తెలిపారు.

పీర్జాదిగూడ కమిషనర్‌గా త్రిలేశ్వర్‌రావు

త్రిలేశ్వర్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు

పీర్జాదిగూడ, ఫిబ్రవరి 15: పీర్జాదిగూడ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా త్రిలేశ్వర్ రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ వెంకట్‌రెడ్డి శాలవాతో త్రిల్లేశ్వర్‌రావునుసత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఉప్పల్ సర్కిల్ డీసీగా ఆంజనేయులు

డీసీకి మొక్కను అందజేస్తున్న అధికారులు

ఉప్పల్, ఫిబ్రవరి 15: ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా ఆంజనేయులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా టౌన్‌ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి ఆయనకు మొక్కను అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ సురేశ్, సిబ్బంది సునీల్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ నియామకం



సభ్యులను సన్మానిస్తున్న మాజీ కార్పొరేటర్ ధన్‌పాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు శివకుమార్‌గౌడ్

చర్లపల్లి, ఫిబ్రవరి 15 : చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా బీఆర్ఎస్ నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పనగట్ల చక్రపాణిగౌడ్, కోశాధికారిగా చిత్తుల కిశోర్‌గౌడ్, సినీయర్ సిటిజన్ కమిటీ కన్వీనర్‌గా చల్లా వీరేశం ఎన్నికైయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు శివకుమార్‌గౌడ్‌లు సన్మానించారు.

బోడుప్పల్ కమిషనర్‌గా జి. రాజలింగం

బోడుప్పల్, ఫిబ్రవరి 15: బోడుప్పల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా జి.రాజలింగం గురువారం కార్యాలయంలో భాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన జి. వేణుగోపాల్‌రెడ్డి జీహెచ్ఎంసీకి బదిలీపై వెళ్లారు.

కాప్రా తహసీల్దార్‌గా సుచరిత

కాప్రా, ఫిబ్రవరి 15: కాప్రా మండలం తహసీల్దార్ ఎస్.ఏ. మతీన్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో దుండిగల్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న సుచరితను కాప్రా మండలానికి బదిలీ చేశారు. ఆమె గురువారం బాధ్యతలు స్వీకరించింది.

వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యం

జవహర్‌నగర్, ఫిబ్రవరి 15: వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యమయ్యారు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సీతారాం కథనం ప్రకారం... చిందం ఆనంద్ కుటుంబసభ్యులతో కలిసి స్థానికంగా నివాసముంటున్నాడు. తండ్రితో విభేదాల కారణంగా ఈనెల 12న ఆనంద్ ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆనందర్ ఆచూకీ కోసం వెతికినా సమాచారం లేదు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దమ్మాయిగూడలో..

దమ్మాయిగూడలోని సాయిబాబానగర్‌లో వీరేందర్‌సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. ఇటీవల భార్య మరణించడంతో మనసికంగా కుంగిపోయి రెండు నెలల నుంచి వీరేందర్ సింగ్(50) బయటకు వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వంటపాత్రలు పంపిణీ

శామీర్‌పేట, ఫిబ్రవరి 15: అలియాబాద్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం వంట పాత్రలను మాజీ వార్డు సభ్యుడు బండి రాంరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహరాజ్ చిరస్మరణీయుడు

- సేవాలాల్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, మేయర్లు, కార్పొరేటర్లు, గిరిజనులు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 15: శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్ నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, గిరిజ నులు నిర్వహించారు. గురువారం అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ ఇందిరానగర్ బస్తీలో, బోయిన్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో లంబాడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా సేవాలాల్ మహ రాజ్ చిరస్మరణీయుడని ఎమ్మెల్యే అన్నారు.

మల్కాజిగిరి: ఇందిరానగర్ బస్తీలో సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

జవహర్‌నగర్: సేవాలాల్ మహరాజ్ జయంతి సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కంచె ఐలయ్య,గిరిజనులు

ఉప్పల్: చిలుకానగర్ చౌరస్తాలో తుల్జా భవానీ లంబాడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి

చర్లపల్లి: చక్రీపురంలో సేవాలాల్ జయంతిలో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి తదితరులు

మేడ్చల్ కలెక్టరేట్:ఇందిరా ప్రియదర్శిని కాలనీలో సేవాలాల్ మహరాజ్ జయంతిలో పాల్గొన్న చైర్మన్ చంద్రారెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు

శామీర్‌పేట: లింగాపూర్ తండాలో మహరాజ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ధర్మ ప్రచారకర్త సుధాకర్‌నాయక్, డి.లక్ష్మణ్‌నాయక్, రాములునాయక్, రమేశ్‌నాయక్

పీర్జాదిగూడ: మేడిపల్లిలో సేవాలాల్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాలాల్ జయంతిలో పాల్గొన్న మేయర్ వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు

విజయ సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయాలి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 15: 24నుంచి నిర్వహించే విజయ సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయాలని మల్కాజిగిరి సెటమెంట్ బీజేపీ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ చాడ సురేష్‌రెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం మల్కాజిగిరిలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ, మల్కాజిగిరి సెగమెంట్ ఇన్‌చార్జి బీజేపీ నాయకుడు చాడ సురేష్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలపడానికి 24న బస్ యాత్ర 2గంటలకు మౌలాలి, ఆనంద్‌బాగ్, వినాయక్‌నగర్, నేరేడ్‌మెట్, యాప్రాల్ వరకు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌కే శ్రీనివాస్, శ్రీనివాస్, మల్లికార్జున్ గౌడ్, అజయ్‌గౌడ్, నర్సింహగౌడ్, వెంకటేశ్, నవీన్, లక్ష్మణ్, సత్యనారాయణ బాబు, సాయి బాబా, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తల్లీ కూతురు అదృశ్యం

తల్లీ కూతురు తారాదేవి, ఉష (ఫైల్)

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 15: తల్లీ కూతురు అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై చంద్రశేఖర్ కథనం ప్రకారం.. ఓల్డ్ సఫిల్‌గూడలో నివాసం ఉంటున్న నేపాల్‌కు చెందిన తారదేవి (37)కూతరు ఉషా (10) ఈ నెల 13న ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక సాయం

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 15 : గౌతం నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్ కు చెందిన సుజాత అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాముయాదవ్ అందుబాటులో లేకపోయినా బైరు అనిల్ గారికి రూ. 10నగదును ఇచ్చి అందజేయాలని కోరారు. గురువారం మృతి చెందిన కుటుంబ సభ్యులను కలిసి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేశారు.

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: SECUNDERABAD

O.S.No. 474 of 2020

Between:

M/s Union Bank of India, Begumpet Branch, Prabha Plaza, Door No.1-10-9/2, Begumpet, Hyderabad, Rep. by its Chief Manager. Mr.Aravind Kumar Sarma S/o. Devdin Sharma. **...PLAINTIFF**

And

1.Mr. Burra Nitesh Goud and another ...DEFENDANTs

To:

1.Mr. Burra Nitesh Goud , S/o.B Krishna Mohan, Aged about years, Occ: Business, R/o. Plot No. 15/B, Vasanth Vihar Nagar, Habsiguda, Secunderabad- 500007.

2. Smt Burra Chandrakala W/o. Burra Nitesh Goud, Aged about years, Occ: House Wife, R/o. Plot No. 15/B, Vasanth Vihar Nagar, Habsiguda, Secunderabad- 500007. **...DEFENDANTs**

Please take notice that the Plaintiff/Bank filed above suit against you for recovery of **Rs. 14,24,514/-** together with interest thereon along with costs. The suit is posted on 16-04-2024 for your appearance. You are required to appear before the Hon'ble Court on **16-04-2024** at 10-30 AM either personally or through Advocate, failing which the matter would be decided ex-parte.

//BY ORDER OF THE COURT//

N.V.SUBBA RAJU, ADVOCATE
6-4-471, Krishna Nagar Colony,
Opp: Gandhi Hospital, Bholakpur,
Secunderabad-500 080. Ph: 9246580178.